e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 16-11-2025 సంపుటి : 1 సంచిక :150 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## అమెరికాలో ఉద్యోగుల కొరత తీవ్రంగా ఉంది: ఫోర్డ్ సీఈఓ

ప్రఖ్యాత ఆటోమొబైల్ సంస్థ ఫోర్డ్ లో ఉద్యోగాల కొరత ఏర్పడినట్లు ఆ సంస్థ సీఈఓ జిమ్ ఫార్లీ పేర్కొన్నట్లు ఫార్చ్యూన్ నివేదిక తెలిపింది.



ప్రఖ్యాత ఆటోమొబైల్ సంస్థ ఫోర్డ్ లో ఉద్యోగాల కొరత ఏర్పడినట్లు ఆ సంస్థ సీఈఓ జిమ్ ఫార్లీ పేర్కొన్నట్లు ఫార్చ్యూన్ నివేదిక తెలిపింది. ఫోర్డ్ సంస్థలో మిగతా 2లో

## విమానంలో పాలస్తీనియన్ల నిర్బంధం.. 12 గంటలపాటు..

ప్రయాణ పత్రాల సమస్యల కారణంగా తొమ్మిది నెలల గర్భవతి సహా 150 మందికి పైగా పాలస్తీనియన్లను దక్షిణాఫ్రికా అధికారులు విమానంలోనే నిర్బంధించారు.



ప్రయాణ పత్రాల సమస్యల కారణంగా తొమ్మిది నెలల గర్భవతి సహా 150 మందికి పైగా పాలస్తీనియన్లను దక్షిణాఫ్రికా అధికారులు విమానంలోనే నిర్బంధించారు. వారు ప్రయాణించిన విమానాన్ని దాదాపు 12 గంటలకు పైగా నిలిపివేయడంతో మిగతా 2లో

## అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలుచేస్తున్నది ఎవరు? మీరే గమనించండి



- కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల విమర్శలు
- జగన్ హయాంలో విద్య, వైద్యానికి పెద్దపీట వేశామని వెల్లడి
- ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్యాన్ని పేదలకు దూరం చేస్తోందని విమర్శ

కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో మిగతా 2లో

## అమరావతి అభివృద్ధి దిశగా గట్టి అడుగులు



- అమరావతి అభివృద్ధి దిశగా గట్టి అడుగులు పడుతున్నాయని రాష్ట్ర మంత్రి నారాయణ అన్నారు.
- సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్-2025 రెండో రోజు కార్యక్రమంలో మాట్లాడుతూ, ప్రజల రాజధాని అమరావతి భవిష్యత్తు దిశగా వేగంగా సాగుతోందని పేర్కొన్నారు. మిగతా 2లో

## ఏఐ యూనివర్సిటీ ఏర్పాటులో భాగస్వామికండి

- ప్రకృతి వ్యవసాయం, ఆక్వా రంగాల్లో ఏపీకి అగ్రస్థానం
- గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు పొందిన అరకు కాఫీ
- కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూలం అని వెల్లడి
- డేటా సెంటర్.. ఏఐ.. క్వాంటమ్ కంప్యూటింగ్ ఇలా అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుకెళ్తోంది.
- అబుదాబి తరహాలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.
- అందుకు మీరు భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోను కోరారు.
- సీఐఐ భాగస్వామ్య సదస్సు రెండో రోజులో భాగంగా ప్రముఖ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు.
- ప్రముఖ గ్లోబల్ హాస్పిటాలిటీ గ్రూప్ అట్మాస్పియర్ కోర్ దక్షిణాసియా ఎండీ సౌవగ్య మొహాపాత్ర, గ్రూప్ ఎండీ సలీల్ పాణిగ్రాహితోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు.
- రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి, ప్రీమియం లగ్జరీ హోటల్ పోర్ట్‌ఫోలియో విస్తరణ అంశాలపై చర్చించారు.

**అభివృద్ధికి మార్గాలు ఇవే: సీఎం చంద్రబాబు**

**విశాఖపట్నంలో 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు**

**అభివృద్ధికి పెట్టుబడులు, ఆవిష్కరణలే కీలకం**

**పరిశ్రమల ఏర్పాటుకు 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్**



ఇఫ్కో చైర్మన్ దిలీప్ సనూభాయ్ సంఘానీతో సమావేశమై గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై చర్చించారు. బయో-ఫర్టిలైజర్, బయో-స్టిమ్యులెంట్ యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాల పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు

డేటా సెంటర్.. ఏఐ.. క్వాంటమ్ కంప్యూటింగ్ ఇలా అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుకెళ్తోంది. అబుదాబి తరహాలో ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. అందుకు మీరు భాగస్వాములు కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోను కోరారు. మిగతా 2లో

## మొంథా తుపాను నష్టంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చించాం

- ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం నా అదృష్టం
- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి అరుదైన పురస్కారం
- రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి త్వరలో టెండర్లు పిలుస్తామని ప్రకటన
- గోదావరి పుష్కరాల నిర్వహణపై అధికారులతో సమావేశం



ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో ప్రసంగించడం తన అదృష్టంగా భావిస్తున్నానని బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇటీవల కామన్వెల్త్ మహిళా సదస్సులో ఐదు రోజుల పాటు పాల్గొని తిరిగి వచ్చిన ఆమె ఈరోజు రాజమండ్రిలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పురందేశ్వరి పలు జాతీయ, స్థానిక అంశాలపై స్పందించారు. బీహార్ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం ద్వారా ప్రజలు స్పష్టమైన సందేశం ఇచ్చారని వ్యాఖ్యానించారు. స్థానిక అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ, రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని పురందేశ్వరి హామీ ఇచ్చారు. మిగతా 2లో

## విశాఖ సదస్సులో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించడంలేదంటబ్బా!

**పవన్ కల్యాణ్‌పై అంబటి రాంబాబు సెటైర్**

- విశాఖలో జరిగిన సీఐఐ సమ్మిట్‌కు పవన్ ఎందుకు రాలేదని ప్రశ్న
- చంద్రబాబు, లోకేశ్‌లను కూడా తన పోస్టుకు ట్యాగ్ చేసిన అంబటి
- సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారిన అంబటి వ్యాఖ్యలు



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మిగతా 2లో

## వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు ఏపీ కచ్చితమైన భరోసా ఇస్తోంది

**ఇప్పుడు చరిత్ర పునరావృతమవుతోంది**

- వ్యాపారానికి కచ్చితమైన భరోసా
- రాష్ట్రంలోని యువతకు సరైన అవకాశాలు, గుర్తింపు, గౌరవం కల్పిస్తామని పేర్కొన్నారు.
- దేశంలోనే మొట్టమొదటి గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును చంద్రబాబే ప్రారంభించారని, దానివల్ల హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ ముఖచిత్రమే మారిపోయిందని జీఎంఆర్ గ్రూప్ చైర్మన్ జీఎం రావు అన్నారు.



వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు ఏపీ కచ్చితమైన భరోసా ఇస్తోందని అన్నారు. మిగతా 2లో

## బీఆర్ఎస్ కింది స్థాయికి పడిపోయిన పార్టీ..!



- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు స్థానాల్లో గెలుపొందడంపై మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు.
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ ఐదు స్థానాల్లో గెలుపొందడంపై మజ్లిస్ పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం, బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీ మిగతా 2లో

## జూబ్లీహిల్స్ ఎన్నిక మాకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది

- కాంగ్రెస్ గెలిచి 24 గంటలు కాకముందే బీఆర్ఎస్ నాయకులపై దాడులు చేస్తున్నారు: కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌మాగంటి సునీత నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిశారు.
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేసిన తీరును ఈ సందర్భంగా కేటీఆర్ అభినందించారు.
- రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కేటీఆర్ ధైర్యం చెప్పారు.
- "జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వచ్చి 24 గంటలు కాకముందే, కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులపై దాడులకు దిగారు.
- మా హయాంలో ఉప ఎన్నికల్లో గెలిచిన తర్వాత మా నాయకులు, కార్యకర్తలు ఇలా హద్దులు దాటి ఏనాడైనా దాడులు చేశారా, నిన్న కారు గుర్తును అవహేళన చేశారు.నిన్న కారు గుర్తును అవహేళన చేశారు.
- మేము 7 ఉప ఎన్నికల్లో, 2 కార్పొరేషన్ ఎన్నికల్లో, జిల్లా పరిషత్ ఎన్నికల్లో గెలిచాం కానీ విర్రవీగలేదని, కాంగ్రెస్ పార్టీ నేతల్లా చిల్లరగా ప్రవర్తించలేదని కేటీఆర్ గుర్తు చేశారు

**ఇది నిజంగా తమకు సానుకూలమైన అంశం**

**నియోజకవర్గ స్థానిక నాయకత్వం అద్భుతంగా కష్టపడింది**

**డైవర్షన్ రాజకీయాలు చేయలేదు**

మా కార్యకర్తల మీద దాడి చేసిన వారిని వదిలిపెట్టే సమస్యే లేదు అంటే కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకు కొత్త ఉత్సాహం, బలాన్నిచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌మాగంటి సునీత నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేసిన తీరును ఈ సందర్భంగా మిగతా 2లో

## 'జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు'



- జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. జరిగిన లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.
- జూబ్లీహిల్స్ ప్రజలు ప్రజాపాలనలో జరుగుతున్న స్పష్టమైన మార్పుకు, వేగవంతమైన అభివృద్ధికి తమ ఘన మద్దతు తెలిపారని అన్నారు.

జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. జరిగిన లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. మిగతా 2లో

# ప్రశంసా పత్రం అందజేసిన కలెక్టర్ పి రాజాబాబు, ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

- వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని అభినందించిన కలెక్టర్ ఎస్పీ



**గాయత్రి వార్తలు**
మెంతా తుఫాన్ ప్రభావం దృష్ట్యా కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తుఫాను వివరాలను, తుఫాన్ పరిస్థితుల ప్రభావాన్ని మండల ప్రజలకు వివరిస్తూ ఆస్తి నష్టం ప్రాణ నష్టం లేకుండా కృషిచేసిన వెలిగండ్ల సబ్ ఇన్స్పెక్టర్ జి కృష్ణ పావనిని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు లు సన్మానించి అభినందించి ప్రశంస పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన పోలీస్ సిబ్బంది, మండల ప్రజల సహకారంతోనే మండలంలో ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం లేకుండా చేయగలిగామని ఆమె అన్నారు. ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ, కనిగిరి డిఎస్పి, పామూరు సిఐ ల సూచనలతో చిన్న ఘటన కూడా జరగకుండా నివారించగలిగామని అన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆమె అన్నారు

# ఆలా శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో దద్దరిల్లిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- ఎమ్మెల్యే చేతుల మీదుగా భారీ కేక్ కటింగ్ దుప్పట్లు పంపిణీ, అన్నదానం కార్యక్రమం..
- కావ్య టీం, మహిళలు భారీగా పాల్గొని ప్రాంగణం మొత్తం సందడితో మార్మోగింది...

**గాయత్రి వార్తలు :**
కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కావలి పట్టణం ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ శనివారం ఘనంగా జరిగింది.. తెలుగుదేశంనాయకుడు ఆలా శీను ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు ఘనంగా జరిగాయి..కావలి నియోజకవర్గం నలుమూలల నుండి భారీగా తరలి వచ్చిన కూటమి నేతలు, కావ్య టీం కార్యకర్తలు, మహిళలు, యువత కార్యక్రమాన్ని విశేషంగా విజయవంతం చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పూలదండలు,పూల వర్షంతో ఆహ్వానించిన కావ్య టీం సభ్యుల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "జై కావ్య జై జై కావ్య" అంటూ ఎడతెరిపిలేకుండా నినాదాలు చేయగా ప్రాంతం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంతో మార్మోగిపోయింది.తరువాత ఎమ్మెల్యే చేతుల మీదుగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేయడం జరిగింది. కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సంబరాలను పండగలా జరుపుకున్నారు.అనంతరం స్థానిక ప్రజల కోసం ఏర్పాటు చేసిన దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. శీతాకాలం దృష్ట్యా ఈ సేవా కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించిందని వారు తెలిపారు. వెంటనే అన్నదాన



కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే గారు ప్రారంభించగా, వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే గారిని చూసి ఆశీర్వదించాలని, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపాలని నాయకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పోటీ పడ్డారు. ఎమ్మెల్యే గారి పట్ల ప్రజల్లో ఉన్న అభిమానాన్ని మనోహరంగా ప్రతిబింబించిన ఈ దృశ్యాలు ప్రాంగణం మొత్తాన్ని మరింత రంగురంగులుగా మార్చాయి. ఆలా శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో కావ్య టీం సభ్యులు,యువత,మహిళలు,స్థానక ప్రజలు,భారీ సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పుట్టినరోజును మహోత్సవంలా జరిపారు.

# కనిగిరిలో పోలీసులు విస్తృత తనిఖీ







**గాయత్రి వార్తలు**
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు కనిగిరిలో పోలీసులు శనివారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కనిగిరి పట్టణంలోని ఆర్టీసీ డిపో, కందుకూర్ రోడ్డు, పామూరు బస్టాండ్ సెంటర్లో పోలీస్ జాగిలాలతో తనిఖీలు చేపట్టారు. అనుమానిత వ్యక్తుల ఐడీలను పరిశీలించారు. వేలిముద్రలను సేకరించారు. కనిగిరి సీఐ ఖాజావలి, ఎస్సై శ్రీరామ్, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# "భక్తులకు ఇబ్బందులు లేవు ఉండనివ్వం" శ్రీకాళహస్తీశ్వరాలయ చైర్మన్ కొట్టె సాయిప్రసాద్





**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ :రంజిత్**
శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల సౌకర్యం, పారదర్శకతను మెరుగు పరచాలనే లక్ష్యంతో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఈరోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అన్నప్రసాద క్యాంటీన్ ప్రాంతం, భద్రత సిబ్బంది విధులు, క్యూ లైన్ వ్యవస్థతో పాటు ఫోన్%-%బ్యాగ్ భద్రపరచే కౌంటర్లు వంటి కీలక ప్రాంతాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు.
ఇటీవలి కాలంలో ఫోన్ - బ్యాగ్ భద్రపరచే కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తున్నారన్న ఫిర్యాదులు రావడంతో, చైర్మన్ అక్కడికే వెళ్లి వివరాలను సేకరించారు. భక్తులతో నేరుగా మాట్లాడి ఎలాంటి అసౌకర్యాలు ఎదురవుతున్నాయో తెలుసుకున్నారు.

**నిఘా కేంద్రాలు కూడా పరిశీలన:**
ఆలయంలో ఏర్పాటు చేసిన నిఘా కేంద్రాలను కూడా చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ తనిఖీ చేశారు. భద్రత, క్రమశిక్షణ, క్యూ లైన్ నియంత్రణ, మరియు దళారుల దూకుడును అరికట్టడంలో ఈ నిఘా కేంద్రాల పాత్రను సమీక్షిస్తూ సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారు."శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి వచ్చే సామాన్య భక్తులకు ఎలాంటి అసౌక్యం కలగకుండా వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తాను. అధిక రుసుములు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవు" అని చైర్మన్ భక్తులకు హామీ ఇచ్చారు. ఆలయ పరిసరాల్లో పారదర్శకత, భక్తుల భద్రత, సౌకర్యం, సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ పేర్కొన్నారు.

# అమరేశ్వర స్వామి నూతన కమిటీ

- మహోత్సవ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు

**గాయత్రి వార్తలు**



నరసాపురం పట్టణంలోని 2వ వార్డులో జరిగిన శ్రీ అమరేశ్వర స్వామి నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ప్రముఖులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ , నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ పొత్తూరి రామరాజు , రాష్ట్ర కార్యనిర్వాహక కారదర్శి శ్రీ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు హాజరై నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీల కుటుంబ సభ్యులు, జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.శ్రీ అమరేశ్వర స్వామి వారి ఆశీస్సులతో నూతన కమిటీ సమాజ సేవలో మరింత ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షించారు.

# బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సుబ్బయ్య



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు**
**రిపోర్టర్ : మునిరత్నం**
స్వాతంత్ర సమరయోధుడు గిరిజనుల ముద్దుబిడ్డ బిర్సా ముండా 150 వ జయంతి శుభ సందర్భంగా శనివారం తిరుపతిలోని గిరిజన భవన్ లో 150వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరపడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు ఎం సుబ్బయ్య పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా గిరిజన అధికారి అయిన బి.రాజు, సోము జయప్రదం చేయడం జరిగింది. కార్యక్రమంలో సరస్వతమ్మ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆవుల మడుగు కళావతి, గిరిజన అధికారులు మరియు గిరిజన నాయకులు పాల్గొని ఘనంగా జయప్రదం చేయడం జరిగింది

# గిరిజన విద్యార్థుల చదువుపై ప్రోత్సాహం అక్కుర్తి పాఠశాలలో సైకిళ్ల అందజేత



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు :**
**రిపోర్టర్ : రంజిత్**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కుర్తి లో చదువుతున్న ఇద్దరు గిరిజన బాలబాలికలకు శనివారం ప్రధానోపాధ్యాయురాలు జయకుమారి చేతుల మీదుగా తిరుపతి జిల్లా విద్యాశాఖ మరియు రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల సౌజన్యంతో ఇచ్చిన సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయకుమారి మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి పాఠశాలకు నడిచి వచ్చే విద్యార్థులకు సైకిళ్లు గొప్ప సహాయంగా నిలుస్తాయని విద్య అందరికీ చేరేలా దాతలు చేస్తున్న సహకారం అభినందనీయమని, ఇలాంటి సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ప్రతిరోజూ బడికి హాజరై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గర్వకారణం కావాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాశం రాజు,చెంగల్రాయులు,చంద్రయ్య,రమీజా,గోపి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారులు

# బ్రాండిక్స్: గ్రామీణ మహిళా సాధికారతకు ఒక 'ఆదర్శం'



- కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్
- ఉద్యోగినుల చిరునవ్వులే యాజమాన్యం శ్రద్ధకు నిదర్శనం: మంత్రి
- ప్రపంచస్థాయి సాంకేతికత, ఆదర్శనీయ నిర్వహణపై కేంద్ర మంత్రి ప్రశంసలు
- టారిఫ్‌ల సమస్యలపై వివరించిన దొరస్వామి
- పరిష్కారానికి కేంద్ర మంత్రి హామీ

**గాయత్రి వార్తలు**

బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి ముఖంపై కనిపించిన చిరునవ్వులో వారి కుటుంబాలు, పిల్లల సంక్షేమం పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల పురోగతికి బ్రాండిక్స్ వంటి పరిశ్రమలు అధిక సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర గనులు %ఉ% భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, ఉన్నతాధికారులతో కలిసి బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీని సందర్శించారు. ఇక్కడ వివిధ వస్త్ర పరిశ్రమలలో దుస్తుల తయారీ విధానాన్ని పరిశీలించారు. తయారైన దుస్తులు ఏఏ దేశాలకు ఎగుమతి అవుతున్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కర్మాగారంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. బ్రాండిక్స్ సంస్థ కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, అలాగే చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల వివరాలను వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. తక్కువ విద్యార్హతతో 20 వేల మందికి పైగా ఉపాధిఈ సందర్భంగా, బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి సంస్థ కార్యకలాపాలను మంత్రికి వివరించారు. గ్రామీణ మహిళలకు కల్పిస్తున్న ఉపాధి అవకాశాలు, వస్త్రాల తయారీ మరియు ఎగుమతి విధానాలు, ఉద్యోగులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవా కార్యక్రమాలను గురించి వివరించారు. కేవలం ఏడో తరగతి వరకు చదువుకున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన సుమారు 20,000 మందికి పైగా మహిళలకు శిక్షణ ఇచ్చి, ఒకే చోట అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వాతావరణంలో ఉపాధి కల్పించినట్లు తెలిపారు. బ్రాండిక్స్ పనితీరును ప్రసంశలతో ముంచెత్తిన కేంద్ర మంత్రి బ్రాండిక్స్ ఇండియా వస్త్ర పరిశ్రమలో ప్రతీ మహిళా ఉద్యోగి మోహంలో కనిపించిన చిరునవ్వులో ..వారి కుటుంబాలు, పిల్లల పట్ల యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ, కరుణ, సమగ్ర శ్రేయస్సు కనిపిస్తున్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. ఈ పరిశ్రమల్లో ఉత్పత్తులు ప్రపంచ స్థాయి నాణ్యతా ప్రమాణాలతో ఉన్నాయని అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో ఒకే చోట 20 వేల మందికి పైగా గ్రామీణ మహిళా ఉద్యోగులు ఉపాధి పొందుతూ, తమ కుటుంబాల అభివృద్ధిలో, సమాజ ప్రగతిలో భాగస్వాములు కావడం అభినందనీయం అని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసించారు. తక్కువ విద్యార్హత కలిగిన నిరుపేద మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం, వారిని ప్రపంచ స్థాయి బ్రాండ్‌లకు వస్త్రాలను ఎగుమతి చేయడంలో భాగస్వాములను చేయడం ఆదర్శనీయం అని ఆయన పేర్కొన్నారు. వేలాది మంది ఉద్యోగులకు భోజన వసతి, వందలాది కెమెరాలు, సెక్యూరిటీతో కూడిన అత్యున్నత భద్రతా వ్యవస్థను పర్యవేక్షించడం కూడా ఆదర్శనీయమని ఆయన అభినందించారు. బ్రాండిక్స్ సంస్థలో నిరంతర పర్యవేక్షణ, పరిరక్షణతో పచ్చదనాన్ని కాపాడడం, పర్యావరణ హితమైన సాంకేతికతతో పరిశ్రమలను నిర్వహించడం పట్ల ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సంస్థలో సాంకేతికత వినియోగం, సమర్థవంతమైన నిర్వహణ వల్ల ఎటువంటి వివాదాలు లేకుండా, సంస్థ మరియు ఉద్యోగులూ సమానంగా అభివృద్ధి చెందుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు, మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం కూడా ప్రశంసనీయం అని అన్నారు. గ్రామీణ మహిళలకు ఆసరాగా, అండగా నిలిచి వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న బ్రాండిక్స్ యాజమాన్యం పనితీరు, దూరదృష్టి, సేవలు స్ఫూర్తిదాయకం అని ఆయన అభిప్రాయపడ్డారు.బ్రాండిక్స్ సంస్థకు ఆదుకునేందుకు కేంద్ర మంత్రి హామీ ట్రంప్ అదనపు టారిఫ్‌ల కారణంగా బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి దొరస్వామి తమ సంస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌కు విన్నవించారు. రాష్ట్రంలోనే అతి పెద్ద వస్త్ర తయారీ పరిశ్రమ అయిన బ్రాండిక్స్ ఇండియా, తమ ఎగుమతుల్లో 80 శాతం అమెరికాపైనే ఆధారపడివుండటంతో, ఈ టారిఫ్‌ల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నట్లు దొరస్వామి తెలిపారు. వర్క్ ఆర్డర్‌లు లేకపోవడం వల్ల నష్టాలు తలెత్తుతున్నప్పటికీ, ఉద్యోగులను తొలగించకుండానే సంస్థను నిర్వహిస్తున్నామని, అయితే కొన్ని సందర్భాలలో ఉద్యోగులకు సెలవులు ఇవ్వాల్సి వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తరపున వివిధ అంశాల్లో బ్రాండిక్స్ ఇండియా సంస్థకు సహకారం కావాలని దొరస్వామి కేంద్ర మంత్రిని కోరారు. సంస్థ దిగుమతి చేసుకున్న ముడి పదార్థాలపై మాత్రమే సుంకం విధిస్తూ, ఎస్ఈజెడ్‌ల నుండి దేశీయ విక్రయాలను గరిష్ఠంగా 49% వరకు అనుమతించాలని ఆయన కోరారు. అలాగే, ఎస్ఈజెడ్ యూనిట్లకు వర్తించే ప్రయోజనాలను తిరిగి 5% రేటుతో అమలు చేయాలని సూచించారు. ఇంకా, ఎస్ఈజెడ్ యూనిట్లు దేశీయ మార్కెట్ తయారీదారులకు సబ్‌కాంట్రాక్టింగ్ (ఉప-ఒప్పంద పనులు) చేయడానికి అనుమతించాలని, తద్వారా భారత మార్కెట్‌లో ఎస్ఈజెడ్‌ల సమగ్ర అనుసంధానం సులభతరం అవుతుందని దొరస్వామి వివరించారు. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాణిజ్య, పరిశ్రమల శాఖ ఉన్నతాధికార్లు , బ్రాండిక్స్ ఇండియా జనరల్ మేనేజర్లు, అన్ని యూనిట్ల హెచ్.ఆర్ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం





- ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్

**గాయత్రి వార్తలు**

టి ప్రజలకి చేరువ. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ స్వయం ప్రతిపత్తి కళాశాల, కందుకూరు నందు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం జయప్రదంగా నిర్వహించబడింది.ఎన్ఎస్ఎస్ మరియు మహిళా సాధికారత విభాగం వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వ్యక్తిగత పరిశుభ్రత మరియు సామాజిక పరిశుభ్రత అనే అంశంపై డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ అందరిని ఆకట్టుకునేలా చేసి ఆలోచింపజేసింది. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవి కుమార్ సామాజిక శ్రేయస్సు దృష్ట్యా ,వ్యక్తిగత ఆరోగ్యం దృష్ట్యా ఏ విధంగా చూసినా సామాజిక శుభ్రత వ్యక్తిగత శుభ్రత మొదలైన విషయాల్లో వ్యక్తులు బాధ్యత కలిగి ఉండడం ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన జరుగుమల్లి మండల పంచాయతీ సెక్రటరీ ప్రసాద్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత కోసం పాటించవలసిన జాగ్రత్తలు మరియు నిత్యజీవితంలో మనం వాడే అనేక ఉపయోగకర వస్తువుల్లో వాడుతున్న అనేక రసాయనాల వలన ఏ విధంగా అనారోగ్యం పాలవుతున్నాము-అను అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. హెల్త్ కో-ఆర్డినేటర్ శ్రీమతి ప్రభు కుమారి శానిటేషన్ పై విద్యార్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్ పి రాజగోపాల్ బాబు, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ కె .సుజాత, ఎన్. ఎస్ .ఎస్. కోఆర్డినేటర్స్ డాక్టర్ కె.వి. పద్మావతి , కోటపాటి నరేష్ రాజా, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ .వి .శ్రీహరి , డాక్టర్ ఎన్ .తిరుపతి స్వామి పలువురు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐక్యూఏసి కన్వీనర్ డాక్టర్ పి రాజగోపాల్ బాబు, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ కె .సుజాత, ఎన్. ఎస్ .ఎస్. కోఆర్డినేటర్స్ డాక్టర్ కె.వి. పద్మావతి , కోటపాటి నరేష్ రాజా, అకడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ .వి .శ్రీహరి , డాక్టర్ ఎన్ .తిరుపతి స్వామి పలువురు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యాలు పదిలం

- టి ఆర్ ఆర్ ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి



**గాయత్రి వార్తలు**

విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యాలు పరిరక్షించబడతాయని టీఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ వలి తెలిపారు. శనివారం ఉదయం స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జనను నివారించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం పై సదా అవగాహన కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు పిచ్చి మొక్కలను తొలగించి,శుభ్రంచేశారు. ఉప్పుచెరువు సచివాలయ బాధ్యులు కూడా విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాల్యాద్రి లక్ష్మీ నరసింహా స్వామి ఆదాయం రూ14,39,921రూ

**గాయత్రి వార్తలు**

వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 14,39,921రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్యనిర్వాహనాదికారిఎస్.చంద్ర శేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 10,850రూ,కుంకుమార్చన ద్వారా రూ14,880లు , తలనీలాలద్వారా రూ35,725 లు,వాహన పూజలద్వారా రూ. 3,560లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ. 3,97,400లు , స్థల పురాణం ద్వారా రూ. 540లు,రూముఅద్దెలు ద్వారా రూ. 32,490లు , కవర్లు ద్వారా





రూ. 9,800లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,12,695లు,అన్న ప్రసాదముద్వారా రూ 7,13,465రూపాయలు, ఇతర విరాళాలు2,516రూ, వివాహముల ద్వారా 6,000రూపాయలు మొత్తం 14,39,921రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

## అవిటితనం అడ్డంకి కాదు.

### అవిటి వాడు...అయినా అదరగొట్టాడు!!

**గాయత్రి వార్తలు**



మన లక్ష్యం భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది అన్నదే జగమెరిగిన సత్యం, అదే బాటలో నడిచిన ఓ చిన్నారి కృషి పట్టుదలతో సాధించేందుకు అవిటితనం అడ్డురాదు అని నిరూపించారు. పుట్టుకతోనే మరుగుజ్జు.అయినా ఎక్కడా వెరవలేదు.నామోచి పడలేదు.సహచర పిల్లల్లాగే తాను కూడా యాక్టివిటీస్ లో చురుకుగా పాలు పంచుకుంటూ సందడి చేసాడు.అల్లూరి సీతారామరాజు ( పాడేరు)జిల్లా ముంచంగిపుట్టు మండలం సెల్లుంపుట్టు కు చెందిన శ్రీధర్ అయిదో తరగతి చదువుతున్నాడు.శుక్రవారం జరిగిన బాలల దినోత్సవం లో తాను కూడా పాల్గొన్నాడు.నెహ్రూ గురించి తనకు తెలిసిన విషయాలను కాసేపు ప్రసంగించి అందరితో పంచుకున్నాడు.సభలో నలుగురిలాగే కలియ తిరిగాడు.తోటి పిల్లలు తో గెంతులేస్తూ ఆడుకున్నాడు.